నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 26 మార్చి 2024 8 పేజీలు




# ఎండుతున్న పంటలు... మండుతున్న గుండెలు..





- ఎండిన పంటను ఎడ్ల మేతకు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పాలకులు పట్టించుకోకపోయినా, ప్రకృతి సహకరించకపోయినా, పలు రకాల తెగుళ్లు, నకిలీ విత్తనాలతో పంట దెబ్బతిన్నా పగలు, రాత్రి తేడా లేకుండా సాగు అనే సమరాన్ని రైతులు కొనసాగిస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ద్వారా నీటిని డీ-83, డీ-86 కాలువల ద్వారా పెద్దపల్లి జిల్లా రైతాంగానికి సాగు అందుతుంది. డీ-86 కాలువ కింద కరీంనగర్, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ఓదెల, ఎలిగేడ్, జూలపల్లి, పెద్దపల్లి మండలాల్లోని 86 వేల ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉండగా మొదట ఈ కాలువ ద్వారా పారే పంట పొలాలకు ఇబ్బంది లేదు. కానీ, డీ-83 కింద మాత్రం చివరి పంట పొలాలకు నీరు అందడం లేదు.

2 లో....

### టెట్ ఫీజు భారీ పెంపుతో

# నిరుద్యోగులపై భారం

- తగ్గించాలని నిరుద్యోగుల డిమాండ్




**సూర్య, హుజురాబాద్**

ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం డీఎస్సీ, టెట్ నోటిఫికేషన్లు వేయడంను వారు హర్షిస్తున్న టెట్ ఫీజు మాత్రం భారీగా పెంచడం వారిపై తీవ్ర భారం మోపింది. రాష్ట్ర ప్రభుత్వం మొదట 11,062 టీచర్ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఎంతో మంది నిరుద్యోగులు డీఎస్సీకి దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధపడ్డారు. కానీ లక్షలాది మంది టెట్ క్వాలిఫై కాక రాష్ట్రంలో ఉండగా వారు టెట్ పరీక్ష నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో టీచర్ ఉద్యోగాల కోసం నిర్వహించే డీఎస్సీ కి టెట్ అర్హత కాగా, దేశవ్యాప్తంగా వివిధ కేంద్ర ప్రభుత్వ విద్యాలయాల్లో (నవోదయ విద్యాలయం/కేంద్రీయ విద్యాలయం) టీచర్ ఉద్యోగాల కోసం సి - టెట్ పరీక్ష ఉత్తీర్ణత కావాల్సి ఉంటుంది. టెట్ నోటిఫికేషన్ వేయకుంటే లక్షలాది మంది నిరుద్యోగులు డీఎస్సీ రాయడానికి కూడా అవకాశం లేకుండా పోయేది. దీంతో పలువురు నిరుద్యోగులు ప్రతిపక్ష పార్టీలు టెట్ తో కలిపి డీఎస్సీ వేస్తే నిరుద్యోగులకు లాభదాయకమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి మేరకు టెట్ నోటిఫికేషన్ ఈనెల 20న జారీ చేసింది. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ కోసం దరఖాస్తులు ఈనెల 27 నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు నిరుద్యోగులు చేసుకోవాలని ప్రకటించింది. టెట్ పరీక్ష పేపర్ - 1, పేపర్ - 2 వేర్వేరుగా నిర్వహిస్తామని, మే 20 నుండి జూన్ 3 వరకు ఆన్ లైన్ లో నిర్వహిస్తామని తెలిపింది. ఎస్జీటీ పరీక్ష రాయడానికి డిఈడి/డిఈఐ ఈడి చేసిన వారు అర్హులు కాగా, స్కూల్ అసిస్టెంట్

(మిగతా 2లో)

# ఘనంగా హెూలీ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఇంట్లో హెూలీ సంబరాలు జరువు కున్నారు. కాంగ్రెస్ నాయకులు, టీచర్లు, యువకులు , కుల సంఘాల నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇంటికి ఘెళ్లి ఆయనకుహెూలీ సందర్భంగా రంగులు పూశారు. కచ్చు హరీష్, టీవీ సూర్యం, దయాల శంకర్, గౌతమ్ రెడ్డి, గోపు రాజేష్, టీచర్ యూనియన్ నాయకులు ఓడినాల రాజశేఖర్, అశోక్ రావు, డాక్టర్ శశికాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీకి రంగులు చల్లి హెూలీ పండుగను జరుపుతున్నారు. జిల్లా. పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సీంగ్ , అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్, జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో సిఐ, ఎస్సైలు హెూలీ వేడుకల్ని సంతోషంగా జరుపుకున్నారు. పిఆర్టియూ నాయకుల ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు జరుపుకున్నారు. అమర్నాథ్ రెడ్డి,

(మిగతా 2లో)



## వైభవంగా సాగుతున్న వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

### - ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసిన నిర్వాహకులు

**సూర్య ఎండపల్లి**

మండలంలోని గుల్ల కోట గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం కార్యక్రమం సంధ్యాకాల సమయంలో జరగనుంది అని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు, గ్రామానికి ముఖద్వారం నిర్మించాలని గట్టి నిర్ణయంతో సుమారుగా 14 లక్షలతో తన తల్లి తండ్రి సాన లక్ష్మమ్మ గోపయ్య జ్ఞాప కార్థం నిర్మించినటువంటి కమాన్ ముఖ ద్వారం దాత శ్రీ సాన యాదిరెడ్డి నేడు ముఖ ద్వారం ప్రారంభించారు, సొంత ఖర్చులతో నిర్మించినటువంటి పాదయాత్ర రెడ్డి కి గ్రామస్తులు అభినందనలు తెలిపి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, గ్రామానికి ఎన్నో రకాల సేవలు అందిస్తున్న, నేడు వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాలు కు విచ్చేస్తున్న భక్తులకు అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సాన యాదిరెడ్డి రెడ్డికి గ్రామస్థులు ,అభిమానులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు, వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు లింగంపల్లి చందు , దాతల సహకారంతో గత 15 సంవత్సరాలుగా చలివెంద్రం, మరియు మజ్జిగ పంపిణీని ఉచితంగా భక్తులకు అందించడం పట్ల భక్తులు, జనం కోసం స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థ కు కృతజ్ఞతలు తెలుపుతూ, సంతోషం వ్యక్తం చేస్తున్నారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు లిఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. సుమారుగా గుల్లకోట గ్రామంలో గత 27 సంవత్సరాలుగా ఎడ్లబండి పోటీలు నిర్వహిస్తు న్నారు, నేడు జరిగే ఎడ్లబండ్ల పోటీలకు చుట్టుపక్కల ప్రాంతాల వరకు కాకుండా, వివిధ జిల్లాల నుండి, సుమారుగా 27 మంది పాల్గొనడం జరిగింది, వీటిలో దాతల సహకా రంతో బహుమతులు అందించడం జరుగుతుం దని నిర్వహకులు తెలిపారు, మొదటి బహుమతిగా పావు తులం బంగారం దాత సింహాచలం జగన్, ద్వితీయ బహుమతి 10 తులాల వెండి దాతలు భూసారపు రవి, గొల్లపల్లి శంకరయ్య, తృతీయ బహుమతి 5 తులాల వెండి దాత దావుల లింగయ్య కుటుంబ సభ్యులు దాతలుగా నిలిచారు.అలాగే గత కొన్ని సంవత్సరాలుగా కనీవినీ ఎరగని రీతిలో ఈ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు జరగడం ,ఎంతో మంది భక్తులు పాల్గొనడం ,పలువురిని ఆకట్టుకుంది, ఎడ్ల బండ్ల పోటీల విజేతల మొదటి బహుమతిగా పొట్లపల్లి సాగర్ అచ్చులాపూరు రెండవ బహు మతిగా పెంచాల లక్ష్మణ్ పొన్నారం





తృతీయ బహుమతి గా పొన్నం రిత్విక్ విజేతలుగా నిలిచారు ,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాన మారుతి,ఉపాధ్యక్షులు గుండ గంగయ్య కోశాధికారి రేణిగుంట శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి బుర్ర సాయి కుమార్,మరియు తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యం, గౌడ్,భక్తులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

**వేణుగోపాల స్వామి ఆలయానికి విగ్రహాలు దాతలు అందజేత**

వేణుగోపాలస్వామి ఆలయానికి విగ్రహాలు కావాలని తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్,బూసారపు రవి ,గొల్లపెల్లి శంకరయ్య, అమరగోండ దివాకర్ లు అడగగానే దేవుడిపై భక్తి ,నమ్మకంతో,వెంటనే స్పందించి 18000 రూపాయల విలువ గల విగ్రహాలు అందించిన కొప్పుల శంకరమ్మ, లింగయ్య (సింగరేణి) దంపతులకు గ్రామస్థులు,భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు. తెలుపుతున్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## పేట భాస్కర్ కు ఘన సన్మానం



**సూర్య -కోరుట్ల**

ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డ్ పొందిన సామాజిక ఉద్యమనేత తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్‌ను జగిత్యాల ప్రజాసంఘాల జేఏసీ నాయకులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. సోమవారం జిల్లా కేంద్రం లోని జేఏసీ కార్యాలయంలో భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయసింగ్ రాథోడ్,ప్రజాసంఘాల జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి ఆద్వర్యంలో జిల్లా నాయకులతో కలిసి పేట భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేట భాస్కర్ విద్యార్థి దశ నుండే బడుగు బలహీవర్గాల పక్షాన నిలబడడం అది ఇప్పటివరకు కొనసాగించడం భాస్కర్ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడుతూ డాక్టరేట్ అవార్డ్ రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, నాయకులు చెన్న విశ్వనాథం, పడాల జలంధర్రెడ్డి,పిట్టల నారాయణ, ఎస్ రాజయ్య,చిర్ర చందు,శనిగారపు రాజేస్, జాగర్ల రాజయ్య,కల్లేడ రాజరెడ్డి, చిట్యాల అన్వేష్,సునీల్ ,గంగారాంలతో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోని సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను ఎఫ్ ఎస్ టిపి లోనికి తరలించాలని ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి హెచ్చరించారు. కమిషనర్ఆదేశాల మేరకు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాలు కలిగిన వారికి సమావేశ లు నిర్వహించి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను తప్పనిసరి గా ఎఫ్ ఎస్ టి పినందు వేయాలని తెలపడం జరిగింది. కానీ ఈ నిబంధనలను ఉల్లంఘించి నాగయ్య సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారు సోమవారం సెట్టింగ్ ట్యాంకు వ్యర్థాలను కోరుట్ల శివారులోని కల్లూరు రోడ్‌లో వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు అక్కడకు వెళ్లి వారికి 5000 జరిమానా విధించి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది. అలాగే సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాలు కలిగిన వారు తప్పనిసరిగా మున్సిపల్ లైసెన్స్ తీసుకోవాలని, వారు సేకరించిన సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను యేసుకోనీ గుట్ట ప్రాంతంలో గల ఎఫ్ఎస్ టిపి నందు మాత్రమే వేయాలన్నారు .బహిరంగ ప్రదేశాలలో వేసినట్లయితే భారీ జరిమానాలు విధించడం తో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గాజనంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, .రమేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల బస్ స్టాండ్‌లో సోమవారం పట్టణంలోనిశ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్-జ్యోత్స్న చేతుల మీదుగా ప్రయాణికులకు దాహార్తిని తీర్చుట కొరకు చలివేంద్రమును ఏర్పాటు చేశారు.ఇట్టి చలివేంద్రం ను ఏర్పాటు చేసినందుకు గాను ప్రయాణికులు న్యూ లైఫ్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బస్ స్టేషన్ మేనేజర్ ప్రమీల, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ , న్యూ లైఫ్ హాస్పిటల్ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా శివ రాత్రి స్వర్ణ నంది పుర స్కారం వేడుకలు

**సూర్య జగిత్యాల**



భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన శివ రాత్రి స్వర్ణ నంది పుర స్కారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జగిత్యాల మేదిని లలిత కాలక్షేత్రం వారు నృత్య ప్రదర్శన కు గాను గురువులు నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్ కు, వారి శిష్యులకు భారత్ ఆర్ట్స్ అకాడమీ అధినేత్రి లలిత రావు, ప్రముఖ నాట్య కళాకారిణి టివి సీరియల్ ఫెమ్ జ్యోతి రెడ్డి, ఆధ్యాత్మిక గురువు ధైవజ్ఞ శర్మ స్వర్ణ నందులను అందజేశారు. దీనికి మేదిని లలిత కళా క్షేత్రం అధ్యక్షులు మేదిని భుజంగ రావు గారు. పిల్లలు తల్లితండ్రులు నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్ ని వారి శిస్యులను అభినందనలు తెలియజేసారు.

## నిజాయితీని చాటుకున్న హెడ్ కానిస్టేబుల్

**సూర్య ధర్మపురి**



దొరికిన హ్యాండ్ బ్యాగును భక్తురాలుకు అందించి తన నిజాయితీని చాటుకున్నాడు ఓ హెడ్ కానిస్టేబుల్. ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక టీటీడీ ధర్మశాల లో దాతల సహాయంతో నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కిషన్ నగర్ కు చెందిన శెరిపెల్లి కావేరి అనే భక్తురాలు తన హ్యాండ్ బాగును పోగొట్టుకుంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మొగురం శంకర్ కు అట్టి బ్యాగు లభించగా సదరు భక్తురాలి ఆచూకి తెలుసుకొని ఆమెకు హ్యాండ్ బ్యాగ్ ను అందజేశారు. హ్యాండ్ బ్యాగ్‌లో సెల్ ఫోన్, కొంత నగదు, ఆధార్ కార్డులు, ఇతర వస్తువులు ఉన్నాయి. ఈ సందర్భంగా భక్తురాలు కానిస్టేబుల్ శంకర్ కు తన కృతజ్ఞతలు తెలియజేసింది.

## పోపా ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘ భవనంలో పట్టణ పోపా ఆధ్వర్యంలో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇట్టి హెూలీ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు, న్యాచురల్ కలర్‌లతో హెూలీ వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి హెూలీ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు తో పాటు పోప నాయకులు అందె శివప్రసాద్,నరేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం,ఆడెపు కమల మధు పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కడకుంట్ల సదాశివ్, పద్మశాలి సంఘం నాయకులు జక్కుల ప్రసాద్,ముల్క ప్రసాద్, దండవేని వెంకట్, చిలువేరి విజయ్,ఎంబెరి సత్యనారాయణ,వాసం అజయ్, మార్గం ప్రతాప్ రెడ్డి ,పసుల కృష్ణప్రసాద్,తెడ్డు విజయ్ పలువురు పద్మశాలి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం లో హెూలీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తన సిబ్బంది, వారి పిల్లలతో కలిసి నృత్యాలు చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు, పిల్లలను వేదిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెూలీ వేడుకలు జిల్లా ప్రజలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. పాత్రికేయులు జిల్లా ఎస్పీని కలవగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 26 మార్చి 2024

5


# కమనీయం రమణీయం.. రుక్మిణి శ్రీకృష్ణ కళ్యాణం

**- అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకలు. - ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణ ఆలయంలో రుక్మిణి శ్రీ కృష్ణ కళ్యాణ మహోత్సవాన్ని యాదవ సంఘం అధ్యక్షులు తొట్ల రవి ఆధ్వర్యంలో కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భం గా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి,రుక్మిణి శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. పురోహితులు శ్రీరాములు, రాహులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కళ్యాణ మహోత్స వంలో రుక్మిణి తరుపున అల్లంల స్వప్న దేవేందర్, శ్రీకృష్ణుని తరపున అల్లంల కోమల కుమార్ లు వ్యవహరించి శ్రీ రుక్మిణి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పురోహితులు శ్రీరాములు భక్తులకు తీర్థ ప్రసా దాలు అందించి ఆశీర్వదించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఓదెల జెడ్పిటిసి గంట రాములు, కాల్వ శ్రీరాంపూర్ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లతోపాటు పలువురిని శాలువాలతో సత్కరించారు. భక్తులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, నాయకులు బంగారు రమేష్, బండ రవీందర్ రెడ్డి, మాదాసి సతీష్, అరెల్లీ రమేష్, పోట్యాల ముండయ్య, సబ్బని రాజమల్లు, నక్కల కొము రయ్య, రానవేన క్రాంతి, గీసరాజు, ఎల్లేష్, రామచంద్రం, రమణయ్య, సురేష్, యాదవ సంఘం నాయకులు, ఆయా పార్టీల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# సుల్తానాబాద్ లో ఘనంగా హోలీ సంబరాలు

**సూర్య - సుల్తానాబాద్**

నూతన వసంతానికి స్వాగతం పలికి, స్నేహభావానికి ప్రతీక గా నిలిచే రంగుల కేళి హోలీ పండుగ పురస్కరించుకుని సోమవారం సుల్తానాబాద్ మండలంలో యువకులు, చిన్నారులు ఒకరినొకరు రంగులు చల్లుకొని, స్వీట్లు పంపిణీ చేసి హోలీ పండుగ వేడుకల ను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ లు పట్టణ ప్రజల జీవితాలు రంగులమయం కావాలని ఆకాంక్షిస్తూ ప్రజలం దరికీ హోలీశుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ సిబ్బందితో కలసి హోలీ సంబరాలలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గాంధీనగర్ 10 వ వార్డులో కౌన్సిలర్ అనుమాల అరుణ బాపురావు ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారులు రంగులు చల్లుకొని హోలీ పండుగలో ఉత్సా హంగా పాల్గొన్నారు. యువకులు, చిన్నారులు డీజే సౌండ్స్ పాటల తో డాన్స్ లు చేసి రంగులు చల్లుకొని హోలీ సంబరాలు ఆనందో త్సాలతో జరుపుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఒకిరికొకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ జడ్పీటిసి అయిల రమేష్, జర్నలిస్టులు సాదుల సుగుణాకర్, న్యాతరి శ్రీనివాస్, మంద శ్రీనివాస్, మీ నేస్తం స్వచ్ఛంధ సంస్థ అద్యక్షుడు సామల రాజేంద్ర ప్రసాద్, స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధి అమీరి శెట్టి తిరుపతి, ఎలిగేటి రమేష్, కామని వెంకటేశ్వర్లు, చొప్పరి సుమన్, ఆవుల శివకృష్ణ, పల్లా శ్రీనివాస్, బైరగొని ప్రభాకర్, చిలగాని ప్రవీణ్, స్వామి, కొమురయ్య, అనుమాల బుచ్చయ్య పటేల్, వీర శ్రీనివాస్, యువకులు, చిన్నారులు హోలీ వేడుకలలో పాల్గొన్నారు.




# హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గంలో హోలీ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. చిన్నారులు, యువతీ యువకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య హోలీ వేడుకలు జరుపుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన హోలీ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రజలతో కలిసి పాల్గొన్నారు. సంబరాల అనంతరం రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరిలో ఆనందాన్ని ఇచ్చే రంగుల పండుగ హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, స్నేహాన్ని చాటుకోవడం గొప్ప విషయం అని కొనియాడారు. ఎమ్మెల్యే వెంట పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.



# మాజీ సర్పంచ్ కుటుంబానికి ఈద పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి మాజీ సర్పంచ్ బైరం రమేష్ తండ్రి బైరం యాదగిరి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ఐ డి సి మాజీ చైర్మన్ ఈదశంకర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. యాదగిరి పాడె మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ బైరం రమేష్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మిర్జంపెట్ ఎంపీటీసీ గూడేపు జనార్దన్ రెడ్డి, నాయకులు ఆడెపు రాజు, రామిడి తిరుపతిరెడ్డి, బోళ్లమల్ల శంకర్,మొగిలి సదానందం, కూస సతీష్, చీర ఓదెలు,నేదురు రమేష్, బండారి సంపత్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**





మండలం లోని అన్ని గ్రామాల్లో హోలీ పండుగ సందర్భంగా ఎక్కడా చూసిన రంగులే కనిపించాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వాళ్ల వరకు రంగులు పూసుకుంటూ ఏంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం జీవితాల్లో సంతోషాన్ని నింపడం. కేవలం రంగులతోనే కాకుండా డీజే పాటలతో డాన్స్ లతో ఎంజాయ్ చేశారు. తెల్లవారుజామున నుంచే హోలీ సంబరాలు మొదలయ్యాయి. యూత్ మొత్తం ఆటపాటలతో రంగుల హరివిల్లులో స్నేహితులతో, కుటుంబాలతో కలిసి ఒకరికొకరు రంగులు పూసుకుని చాలా మంది సెల్ఫీస్ తీసుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్స్ వచ్చాక ఫోటోలు తియ్యడం యూత్ కి అలవాటుగా మారింది. తీసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కష్టాల్లో ఉన్న స్నేహితుడికి చేయూత

**సూర్య సెంటినరీకాలనీ**



కష్టాల్లో వెన్నంటి ఉండి.. ఆపదలో మేమున్నామంటూ స్నేహితుడికి అండగా నిలిచారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రోడ్డ శంకర్ అనివార్య కారణాల వల్ల రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అవ్వడం వల్ల డయాలిసిస్ చేసుకుంటున్న విషయాన్ని గమనించిన మిత్రులు, ఆరోగ్య పరిస్థితి చూసి చలించిన మిత్రులు సంతోషంలో ఉన్నప్పుడే కాదు బాధల్లో కూడా తోడుండాలని నిర్ణయం తీసుకొని తమతో చదివిన విషయాన్ని తెలిపి అందరూ ఒకటే అని తమ మిత్రునికి ఎలాగైనా సహాయం చేయాలని అందరి సహకారముతో 1,08,767/- రూపాయలను అందజేయడం జరిగింది. ఇందుకు సహకరించిన పెద్దలకు, మిత్రులకు పేరు పేరునా రోడ్డ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు..

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు

**- ఆడి, పాడిన యువత**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న పెద్ద కులమత తారతమ్యం లేకుండా ఉదయం లేవగానే హోలీ వేడుకల్లో మునిగితేలారు. ముఖ్యంగా యువత రంగులు చల్లుకొని కేరింతలతో ఆడి, పాడారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ హోలీ వేడుకల్లో కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్, ఎస్సై బి ఓంకార్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి పోషాల సదానందం, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. నక్కల గిరి, నవీన్, సురేష్, విష్ణు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, యువత, తదితరులు పాల్గొన్నారు.



# 'కాకా' కుటుంబాన్ని విమర్శించే స్థాయి గోమాస, కొప్పులకు లేదు

## -కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్

**సూర్య-గోదావరిఖని:**
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సుదీర్ఘ కాలంగా.. నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా ప్రజా సేవ చేస్తున్న దివంగత నేత జి.వెంకట స్వామి (కాకా) కుటుంబాన్ని విమర్శించే స్థాయి బిజెపి ఎంపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు, బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీగా నాలుగు సార్లు గెలిచిన కాకా కేంద్ర మంత్రిగా, ఒక సారి ఎంపిగా గెలిచిన వివేక్ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదా రులు, వంతెనల నిర్మాణంతో పాటు రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఇతర సామాజిక సేవా కార్యక్ర మాలు చేసిన విషయాలను గుర్తు చేశారు. మూసివేసిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని బీఐఎఫ్ఆర్ నుంచి బయటకు తీసుకువచ్చి రూ.10 వేల కోట్ల అప్పును మాఫీ చేయించి నేడు గ్యాస్ ఆధారిత ఎరువుల కర్మాగారంగా ప్రారంభం కావడానికి తమ వంతు కృషి చేశారని వివరిం చారు. అలాంటి కుటుంబం నుంచి ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా పోటీ చేస్తున్న కాకా మనవడు వంశీకృష్ణను గెలిపించుకునేందుకు పార్లమెంట్ నియో జకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఇటువంటి సమయంలో బిజెపి, బీ ఆర్ఎస్ అభ్యర్థులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టి పరేశారు. కాకా కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఇటీవల చేసిన అసత్య ఆరోప ణలను పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధన్వాడ గూడూరు నుంచి ప్రజలు తరిమికొడితే వెళ్ళిన గోమాస శ్రీనివాస్ నేడు రాజకీయ లబ్ధి కోసమే కాకా కుటుంబంపై విమర్శలు చేస్తున్నారని, ఇది సరైంది కాదని ఆయన హితవు పలికారు. ల్యాండ్ బ్రోకర్‌గా మారిన అవకాశవాది గోమాస శ్రీనివాస్ ఎవరో పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు తెలియదని, బిజెపి నుంచి ఎంపీ టిక్కెట్ కేటాయించడంతో ఆ పార్టీకి చెందిన నేతలే ఆయనను గుర్తు పట్టే స్థితిలో లేరని అన్నారు. గడిచిన పది సంవత్స రాలుగా అధికారంలో లేకపో యినా వివేక్ వెంకట స్వామి సామాజిక సేవా కార్యక్రమాలలో వెనుకంజ వేయలేదని, కోవిడ్ సమ యంలో ప్రజలకు సేవ చేస్తూ వారికి అండగా నిలిచారని, అనేక గ్రామా లలో విశాక ట్రస్ట్ ద్వారా బోర్ వెల్‌లు ఏర్పాటు చేయించారని, చాలా స్కూళ్ళకు బెంచీలు, ఇతర ఉపయోగపడే వస్తువులను అంద జేసిన ఘనత వివేక్ వెంకట స్వామి కుటుంబా నిదని



చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభు త్వంలో పదేళ్ళుగా మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ జిల్లా ప్రజలకు, సింగరేణి కార్మికులకు చేసి ందేమీ లేదని ఆరోపి ంచారు. వివేక్ వెంకటస్వామి చేసిన సేవలో కనీసం 10 శాతం కూడా గోమాస శ్రీనివాస్ కొప్పుల ఈశ్వర్ సేవ చేయలేదనే వాస్తవ విషయాన్ని ప్రజలు గమనిం చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని, ఆయన గెలుపును ఎవరు అడ్డుకోలేరని, ఈ విజయాన్ని కాబోయే ప్రధాని రాహుల్ గాంధీకి గిఫ్ట్‌గా ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మల్లికార్జున్ తెలిపారు.

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ మహాకుంభాభిషేకం

**సూర్య జమ్మికుంట**
జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకం సోమవారం వైభవంగా నిర్వహించారు జగద్గురు పుష్పగిరి పీఠాధిపతులు విద్యా శంకర భారతి స్వామి చేతుల మీదుగా కుంభాభిషేక ఉత్సవము వైభవంగా ప్రారంభించారు గత మూడు



రోజులుగా జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన స్వామివారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం రెండు రోజులుగా జరిగిన హోమాలకు పూర్ణాహుతిని నిర్వహించారు ఆలయ శిఖరం పై చేరుకొని కుంభాభిషేకాన్ని ప్రారంభించారు అనంతరం భక్తులకు ప్రవచనాలు బోధించారు వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఆలయ శిఖరం పైకి చేరుకొని కుంభాభిషేకం జరిపారు అనంతరం శివ కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు వేద పండితులు వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంభాభిషేక ఉత్సవాలలో



మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ కాంగ్రెస్ నాయకుడు సమ్మిరెడ్డి ఆలయ చైర్మన్ జయేందర్ తోపాటు కమిటీ సభ్యులు ప్రతాపరెడ్డి జగదీశ్వర్ మామిడాల మనోహర్ అనుమాస రాజేందర్ వీర్రాజు వెంకటరెడ్డి రాజేంద్రప్రసాద్ శ్రీధర్ మురళి శివ పుర ప్రముఖులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అంబరానంటిన హోలీ సంబరాలు

**సూర్య వేములవాడ టౌన్**
కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల వారు సోదరా భావంతో జరుపు కునే అత్యంత రంగుల పండుగ హోళీ. హోళీ అనేది కళ్ళు చెదిరే కన్నుల పండుగ. అందరూ ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకునే పండుగ హోళీ. వసంత కాలంలో కొత్త చిగురులకు స్వాగతం పలికే పండుగ హోళీ. ప్రతి ఏడాది నాగశుద్ధ పౌర్ణమి రోజున ఈ పండుగను ప్రజలందరూ జరుపుకుం టారు చరిత్రతో పాటు ప్రకృతిలో వచ్చే మార్పు లకు అనుగుణంగా ఈ పండుగను జరుపుకుం టారు. స్నేహం. ప్రేమ. అనురాగం ఆప్యాయ తలకు వేదికగా ఈ పండుగను ప్రజలందరూ హోళీ సంబరాలను జరుపుకుంటారు.

**బాల బాలికల ఆటలు పాటలు**
హోళీ పండుగ వస్తుందంటే చాలు గ్రామాల్లో ఉండే బాలబాలికలందరూ వారం రోజులుగా కోలలు ఆడుతూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పాటలు పాడుతూ దానియాలను సేకరిస్తారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఇంటింటికి వెళ్తున్న బాలలు ధాన్యం లేవని చెప్పినప్పుడు ఆ బాలురు డబ్బులను తీసుకుంటున్నారు. డబ్బులు లేకపోతే ఆన్లైన్లో క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్కానర్ను చూపించడం ఈ రోజుల్లో ట్రెండ్ గా మారిపో యింది. ఏది ఏమైనా ఇలా సేకరించిన ధాన్యం డబ్బులను బాల బాలికలు రకరకాల రంగులను షాపుల నుంచి తీసుకువచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్న పెద్ద అన్న తేడా లేకుండా హోళీ సంబరాల్లో మునిగి తేలుతారు.

## కష్టాల్లో ఉన్న స్నేహితుడికి చేయూత

**సూర్య సెంటినరీకాలనీ**
కష్టాల్లో వెన్నంటి ఉండి.. ఆపదలో మేమున్నామంటూ స్నేహితుడికి అండగా నిలిచారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రోడ్డ శంకర్ అనివార్య కారణాల వల్ల రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అవ్వడం వల్ల డయాలిసిస్ చేసుకుంటున్న విషయాన్ని గమనించిన మిత్రులు, ఆరోగ్య పరిస్థితి చూసి చలించిన మిత్రులు సంతోషంలో ఉన్నప్పుడే కాదు బాధల్లో కూడా తోడుండాలని నిర్ణయం తీసుకొని తమతో చదివిన విషయాన్ని తెలిపి అందరూ ఒకటే అని తమ మిత్రునికి ఎలాగైనా సహాయం చేయాలని అందరి సహకారముతో 1,08,767/- రూపాయలను అందజేయడం జరిగింది. ఇందుకు సహకరించిన పెద్దలకు, మిత్రులకు పేరు పేరునా రోడ్డ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు..

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న పెద్ద కులమత తారతమ్యం లేకుండా ఉదయం లేవగానే హోలీ వేడుకల్లో మునిగితేలారు. ముఖ్యంగా యువత రంగులు చల్లుకొని కేరింతలతో ఆడి, పాడారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు చెప్పుకు న్నారు. ఈ హోలీ వేడుకల్లో కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్, ఎస్సై బి ఓంకార్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి పోషాల సదానందం, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, నక్కల గిరి, నవీన్, సురేష్, విష్ణు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య హోళీ పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**
రంగుల పండుగ హోళీ పర్వదినంసందర్భంగా సోమవారం హుజురాబాద్‌లో ప్రజలు ఆనందో త్సా హాల మధ్య రంగులు చల్లి జరుపుకున్నారు. హోళీ పండుగను పురస్కరించుకొని ఉదయాన్నే యువతి, యువకులు, బాలబాలికలు వయసుతో సంబంధం లేకుండా ప్రజలు తమ స్నేహితుల వద్దకు వెళ్లి రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులు అయితే ఆనందోత్సా హాలతో కుంకుమ రంగులే కాకుండా వాటర్ పైపులను వాడి రంగులు చల్లుకున్నారు. బాలికలతో పాటు మహిళలు కూడా సంతోషంగా ఆడుకు న్నారు. హుజురాబాద్ క్లబ్‌లో మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు క్లబ్ సభ్యులతో కలిసి హోళీ ఆడారు. బిఆర్ఎస్ నాయకులు మోటార్ బైకులపై తిరుగుతూ పార్టీ నాయకులకు, స్నేహితులకు రంగులు చల్లుతూ వేడుకలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ల ఆధ్వర్యంలో హోళీ వేడుకలు ఘనంగా జరిగాయి. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగాయి. సిద్ధార్థ నగర్ కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు వేడుకలు జరుపుకున్నారు. పోస్ట్ ఆఫీస్‌లో ఉద్యోగులు, ఏజెంట్లు కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, ఉపాధ్యా యులు ఉద్యోగులు, మహిళలు ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు.

## హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం నియోజకవర్గంలో హోలీ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. చిన్నారులు, యువతీ యువకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య హోలీ వేడుకలు జరుపుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన హోలీ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రజలతో కలిసి పాల్గొన్నారు. సంబరాల అనంతరం రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరిలో ఆనందాన్ని ఇచ్చే రంగుల పండుగ హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, స్నేహాన్ని చాటుకోవడం గొప్ప విషయం అని కొనియాడారు. ఎమ్మెల్యే వెంట పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య రుద్రంగి**
మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో సోమవారం అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం(ఉత్తరా నక్షత్రం) పురస్కరించుకొని ఆలయంలో పూజలు నిర్వహి ంచారు. స్వామి వారిని ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బెంకాయలో నెయ్యి జ్యోతి వెలిగించి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి మహిళలు భక్తులు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామిని దర్శించుకు న్నారు. అయ్యప్ప స్వామి దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా అయ్యప్ప సేవా సమితి అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా హోలీ సంబరాలు

**సూర్య రుద్రంగి**
హోలీ పండగను పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన గ్రామంలో చిన్నారులు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు సోమవారం రంగులతో హోలీ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుండే చిన్నారులు, యువకులు ఒకరిపై ఒకరు రంగులను వేసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**
మండలం లోని అన్ని గ్రామాల్లో హోలీ పండుగ సందర్భంగా ఎక్కడా చూసిన రంగులే కనిపించాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వాళ్ల వరకు రంగులు పూసుకుంటూ ఏంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం జీవితాల్లో సంతోషాన్ని నింపడం. కేవలం రంగులతోనే కాకుండా డీజే పాటలతో డాన్స్ లతో ఎంజాయ్ చేశారు. తెల్లవారుజామున నుంచే హోలీ సంబరాలు మొదలయ్యాయి. యూత్ మొత్తం ఆటపాటలతో రంగుల హరివిల్లులో స్నేహితులతో, కుటుంబాలతో కలిసి ఒకరికొకరు రంగులు పూసుకుని చాలా మంది సెల్ఫీస్ తీసుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్స్ వచ్చాక ఫోటోలు తియ్యడం యూత్ కి అలవాటుగా మారింది. తీసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వైభవంగా ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం, జాతర మహోత్సవం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహిం చారు. కళ్యాణ మహోత్సవంకు ఆలయాన్ని సుంద రంగా అలంకరించారు. అర్చకులు ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, హెూమం కార్యక్రమాలు జరిపించారు. శ్రీ ధర్మపురి



లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలోక కళ్యాణ్ అర్థం కోసం జరిగే స్వామివారి కళ్యాణం తో ఈ ప్రాంత లో సమృద్ధిగా వర్షాలు కురిసి పడి పంటలు బాగా పండి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని శ్రీ ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. కళ్యాణ సందర్భంగా స్వామివారిని జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నా రు. గంగపుత్ర సంఘం సభ్యులు మాట్లాడుతూ ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చారని వారికోసం అన్నదానం, నీటి వసతి లాంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో తర్రె మనోహర్, బైరి గంగమల్లయ్య, చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, మాడిశెట్టి అభిలాష్, గండి నారాయణ, పిడుగు లచ్చిరెడ్డి, పల్లి గంగాధర్, గుగ్గిళ్ళ వెంకటేశం, పూదరి మహిపాల్, తర్రె లింగం, గంగపుత్ర సంఘం సభ్యులతో పాటు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**సూర్య రుద్రంగి**

మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో సోమవారం అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం(ఉత్తరా నక్షత్రం) పురస్కరించుకొని ఆలయంలో పూజలు నిర్వహి ంచారు. స్వామి వారిని ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు టెంకాయలో నెయ్యి జ్యోతి వెలిగించి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి మహిళలు భక్తులు పెద్ద ఎత్తున అయప్ప స్వామిని దర్శించుకు న్నారు. అయ్యప్ప స్వామి దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా అయ్యప్ప సేవా సమితి అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లింగంపేట బుద్ధ విహార్ అభివృద్ధికి కృషి

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో గుట్ట పైన ఏర్పాటుచేసిన బుద్ధ విహార అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని శార్వాక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బుద్ధ విహార్ అభివృద్ధి కమిటీ నాయకులు దప్పుల అశోక్ అన్నారు, చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో బుద్ధ విహార కమిటీ ఆధ్వర్యంలో లిచార్వాక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దప్పుల అశోక్ సారధ్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు,



వేసవికాలంలో బౌద్ధ పౌర్ణమి రావడం మూలంగా గుట్టపైకి ఎక్కాలి అంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొని పైకి ఎక్కవలసి వస్తుం దని,చిన్నపిల్లలకు వృద్ధులకు గుట్ట పైకి ఎక్కాలి అంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయని వాటిని అధిగమించుట కొరకు ఈ సంవత్సరం 4 ముఖ్యమైన పనులను అందరి సహకారంతో పూర్తి చేయాలని నిర్ణయించారు, ఇందులో గుట్ట పైకి మెట్లను ఏర్పాటు చేయడం, గుట్టపైన విశాలమైన ప్రదేశం ఉన్నందున 500 మంది కూర్చుండేలా నీడను ఏర్పాటు చేయాలని, గుట్టపైన మినీ వాటర్ ట్యాంకు నిర్మాణం చేసి నీటి కొరత లేకుండా చూడటంకోసం, గుట్ట కింద చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం సంబంధించిన బోరు ఉన్నది కాబట్టి ఆ బోరు నుండి పైకి పైపుల ద్వారా వాటర్ సప్లై ని తీసుకు వెళ్ళడంకోసం తీర్మానించారు,ఈ నాలుగు కార్యక్రమాలు వచ్చే మే 23వ తారీకు వరకు పూర్తి చేయాలని చర్చించారు, ఈ



సందర్భంగా బుద్ధ విహార్ అభివృద్ధి కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దప్పుల అశోక్, ఉపాధ్యక్షులుగా దయ్యాల కమలా కర్ కోశాధికారిగా డికొండ విజయ్ కుమార్, సలహాదారులుగాఉచ్చిది రాజిరెడ్డి, చీటి విద్యాసా గర్ రావు, కోమటిరెడ్డి. వెంకటరెడ్డి, బర్క గోపాల్, వర్కింగ్ మెంబెర్స్‌గా ఇందూరి రాములు, ఎన్నాం లింగయ్య, మ్యాకల మునిందర్ ను ఎన్నుకున్నారు, అలాగే మెట్ల నిర్మాణం కోసం ఉపాసకులు కొమ్ము రమేష్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బౌద్ధ విహార సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా హెూలీ సంబరాలు

**సూర్య రుద్రంగి**



హెూలీ పండగను పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన గ్రామంలో చిన్నారులు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు సోమవారం రంగులతో హెూలీ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుండే చిన్నారులు, యువకులు ఒకరిపై ఒకరు రంగులను వేసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఘనంగా హెూలీ వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం రోజున హెూలీ వేడుకలు ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు హెూలీ పండుగ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మల్యాల గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించే జాతరలు జరుపుకున్నారు చందుర్తి మండల కేంద్రంలో జరిగిన హెూలీ వేడుకలలో యువకులు నాయకులు రంగులు సల్లుకొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి నాగం కుమార్ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ చందుర్తి ఎంపీటీసీ పులి రేణుక సత్యం సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ వివిధ పార్టీల నాయకులు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టపై త్రిమూర్తుల స్వరూపమైన దత్తాత్రేయ స్వామి పూజలు

**సూర్య బోయినపల్లి**





బోయినపల్లి మండలం వరద వెల్లి గ్రామంలో స్వయంభుగ వెలసిన త్రిమూర్తుల స్వరూపమైన దత్తాత్రేయ స్వామికి సోమవారం వేద పండితుల మంత్రోత్సనులతో ఘనంగా పూజలు నిర్వహించారు. పురాతనమైన దేవాలయం అయిన స్వామివారిని దర్శించుకున్న కోరిన కోరికలు తీరుతాయని విశ్వాసం భక్తుల్లో ఉంది. గత సంవత్సరం డిసెంబర్ నెలలో దత్తాత్రేయ స్వామి జయంతి ఘనంగా నిర్వహించారు .మిడ్ మానేరు లో నీరు ఎక్కువగా ఉండి బ్యాక్ వాటర్ గుట్ట చుట్టూ ఉండడంతో కమిటీ బోటు ఏర్పాటు చేయగా భక్తులు దర్శనం చేసుకున్నారు. ప్రస్తుతం మిడ్ మానేరులో నీటి నిల్వలు తగ్గిపోవడంతో సోమవారం పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో గుట్ట పైకి వెళ్లి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గుట్ట పైకి స్వామివారి దర్శనానికి వెళ్ళుటకు బ్రిడ్జి నిర్మించాలని భక్తులు కోరుచున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు స్వామివారి దర్శనానికి వచ్చిన వారు అన్న ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# అంబరానంటిన హెూలీ సంబరాలు

**సూర్య వేములవాడ టౌన్**

కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల వారు సోదరా భావంతో జరుపుకునే అత్యంత రంగుల పండుగ హెూలీ. హెూలీ అనేది కళ్ళు చెదిరే కన్నుల పండుగ. అందరూ ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకునే పండుగ హెూలీ. వసంత



కాలంలో కొత్త చిగురులకు స్వాగతం పలికే పండుగ హెూలీ. ప్రతి ఏడాది నాగశుద్ధ పౌర్ణమి రోజున ఈ పండుగను ప్రజలందరూ జరుపుకుం టారు చరిత్రతో పాటు ప్రకృతిలో వచ్చే మార్పు లకు అనుగుణంగా ఈ పండుగను జరుపుకుం టారు. స్నేహం. ప్రేమ. అనురాగం ఆప్యాయ తలకు వేదికగా ఈ పండుగను ప్రజలందరూ హెూలీ సంబరాలను జరుపుకుంటారు.

**బాల బాలికల ఆటలు పాటలు**

హెూలీ పండుగ వస్తుందంటే చాలు గ్రామాల్లో ఉండే బాలబాలికలందరూ వారం రోజులుగా కోలలు ఆడుతూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పాటలు పాడుతూ దానియాలను సేకరిస్తారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఇంటింటికి వెళ్తున్న బాలలు ధాన్యం లేవని చెప్పినప్పుడు ఆ బాలురు డబ్బులను తీసుకుంటున్నారు. డబ్బులు లేకపోతే ఆన్లైన్లో క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్కానర్ను చూపించడం ఈ రోజుల్లో ట్రెండ్ గా మారిపో యింది. ఏది ఏమైనా ఇలా సేకరించిన ధాన్యం డబ్బులను బాల బాలికలు రకరకాల రంగులను షాపుల నుంచి తీసుకువచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్న పెద్ద అన్న తేడా లేకుండా హెూలీ సంబరాల్లో మునిగి తేలుతారు.

